# ఘనంగా ఏటి పండుగ మహోత్సవం

నాయుడుపేట, జనవరి 16 ప్రభాతవార్త: నాయుడుపేటలో శుక్రవారం సాయంత్రం ఏటి పండుగ మహోత్సవం ఎమ్మెల్యే రాకతో ఎంతో ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది ఆనవాయితీగా సాంప్రదాయ బద్ధంగా ఆధ్యాత్మికంగా సమైక్యతతో నిదర్శనంగా జరిగే ఏటి పండుగ ఈసారి కూడా అత్యంత వైభవంగా వేలాదిమంది జన సమూహం మధ్య జరిగింది. సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ విజయ శ్రీ మాట్లాడుతూ సొంత ఊరిలో పండగలు నిర్వహించడం ఎంతో ముఖ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తాము ఏటి పండుగను ప్రభుత్వ పరంగా నిర్వహించామని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఏటి పండుగకు సూళ్లూరుపేట నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలే కాకుండా సొంత ఊరైన నాయుడుపేటకు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ఇతర రాష్ట్రాల నుంచి అశేషంగా ఈ పండుగలో పాల్గొనడం ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో నిషి ఈవెంట్స్ వారి అద్భుతంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పేట ప్రజలను కాకుండా ఏటి పండుకు వచ్చిన అశేష ప్రజలని ఆకర్షిస్తూ నిషి ఈవెంట్ రమ్య ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ మాజీ ఎంపీ నెలల సుబ్రహ్మణ్యం, నాయకులు ప్రవీణ్ కుమార్, నెలవల రాజేష్. మున్సిపల్ కమిషనర్ ప్రజరుల్లా. మున్సిపల్ మేనేజర్ ఊరుకుందమ్మ, దేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఏటి పండుగ మహోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ




# మూలాలను మరువకూడదు

**-పట్టణాలను వీడి పల్లెబాట పట్టాలి.! -సంక్రాంతి సంబరాలు వారసత్వ సంపద**
**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**







గ్రామదేవతకు ప్రత్యేక పూజలు, తల్లిదండ్రులకు, తమ్ముడికి, ఎన్టీఆర్‌లకు నివాళులు అర్పిస్తున్న సిఎం కుటుంబ సభ్యులు

చంద్రగిరి (నారావారిపల్లె), జనవరి 16 ప్రభాతవార్త: పండుగ పర్వదినాలలో ప్రతి ఒక్కరూ మూలాలను మరువక పట్టణాలను వీడి పల్లెబాట పట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.



ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులతో పాటు బంధువులతో కలసి నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము సంక్రాంతికి సొంతూరుకు రావడమనే సంప్రదాయాన్ని 16 ఏళ్ళ క్రితం ప్రారంభించినట్లు తెలిపారు. సంక్రాంతి సంబరాలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలుగా పేర్కొన్నారు. ఈ సంప్రదాయాలను వారసత్వ సంపదలుగా భావితరాలకు అందించాలన్నారు. సంక్రాంతి రోజున మన పెద్దలకు తర్పణలు విడిచిపెట్టడం ఆచారంగా వస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామదేవతలకు, కులదైవాలకు పూజలు చేసుకోవడం జరుగుతుం దన్నారు. కనుమ పండుగ ప్రకృతితో మమేకమై ఆస్వాదించడమన్నారు. పశువుల పండుగ రోజున జల్లికట్టు సంబరాలు, కోడి పందేలు జరుపుకుంటామని గుర్తు చేశారు. గతంలో రోడ్లు సక్రమంగా లేకపోవడంతో సొంతూరుకు రావడానికి భయపడే పరిస్థితి వుండేదన్నారు. ప్రస్తుతం గ్రామాలను చక్కగా అభివృద్ధి చేయడంతో పాటు రోడ్లను ప్రదాన రహదారులకు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఏ.రంగంపేటను జాతీయ రహదారితో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. సంక్రాంతి సంబరాలకు సొంతూరు చేరుకున్న ముఖ్యమంత్రి తమ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి పెద్దఎత్తున అర్జీలు స్వీకరించారు.

**-తల్లిదండ్రులకు, తమ్ముడికి, ఎన్టీఆర్ బసవ తారకంకు ఘననివాళులు**

సంక్రాంతి రోజున తల్లిదండ్రులు అమ్మణ్ణమ్మ, ఖర్జూర నాయుడు, తమ్ముడు రామ్మూర్తి నాయుడు సమాధులను వివిధ సుగంధభరిత పుష్పాలతో విశేష అలంకరణలు గావించి, భువనేశ్వరీ, లోకేష్, బ్రాహ్మిణీ, దేవాన్ష్, నారా రోహిత్ దంపతులు, ఇందిరమ్మ, కుటుంబ సభ్యులతో కలసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**-గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు**

సంక్రాంతిని పురస్కరించుకుని సంక్రాంతి రోజున ఉదయం చంద్రబాబు, భువనేశ్వరీ, లోకేష్, బ్రాహ్మిణీ, దేవాన్ష్, నారా రోహిత్ దంపతులు, ఇందిరమ్మ, కుటుంబ సభ్యులతో కలసి గ్రామదేవతలు దొడ్డి గంగమ్మ, నాగాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

**-ఈఓ అనిల్ కుమార్ సింఘాల్‌చే తిరుమల శ్రీవారి ప్రసాదాలు**

టిటిడి కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ సింఘాల్ ముఖ్యమంత్రికి తిరుమల శ్రీవారి చిత్రపటాన్ని, లడ్డు ప్రసాదాలు అందజేశారు. ఈ క్రమంలో టిటిడి వైదపండితులు చంద్రబాబును వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

# స్వర్ణ చంద్రగిరి మండలంగా ప్రణాళిక

**-కళ్యాణీ డ్యామ్‌కు నీవా నీటి తరలింపు- వెడ్డింగ్ డెస్టినేషన్ హబ్‌గా తిరుపతి**
**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరిస్తున్న సిఎం

చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: చారిత్రాత్మక చంద్రగిరి మండలాన్ని స్వర్ణ చంద్రగిరి మండలంగా ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భోగి, సంక్రాంతి పండుగలను కుటుంబ సభ్యులు, బంధువులతో కలసి జరుపుకున్నారు. సంక్రాంతి రోజున కార్యక్రమాలను ముగించుకుని గురువారం తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రి తమ నివాసంలో మీడియాతో మాట్లాడారు. గత ఏడాది స్వర్ణ నారావారిపల్లి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామనీ ఇందులో ఏ.రంగంపేట, కందులవారిపల్లె, చిన్నరామాపురం 3 పంచాయతీలను ఫైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల తలసరి ఆదాయం 20 శాతం పెరిగినట్లు తెలిపారు. స్వర్ణ నారావారిపల్లె కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని నియమించి మరుగుదొడ్లు, దీపం కనెక్షన్లు, పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం స్వర్ణ కుప్పం, స్వర్ణ నారావారిపల్లి విజయవంతమైన నేపథ్యంలో ఇదే తరహాలో చంద్రగిరి మండలాన్ని యూనిట్ తీసుకుని స్వర్ణ చంద్రగిరి మండలంగా అభివృద్ధి ప్రణాళికలను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణీ డ్యామ్‌కు నీటిని తరలించే ప్రక్రియలో చిత్తూరుకు నీటిని తరలిస్తున్న నీవా నుండి రూ.126 కోట్లతో పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ముందుగా మూలపల్లి చెరువుతో పాటు మరో నాలుగు చెరువులను నింపుతూ కళ్యాణీ డ్యామ్‌కు నీటిని తరలించనున్నట్లు తెలిపారు. పర్యాటకంగా తిరుపతి, తిరుపతి రూరల్ ప్రాంతాలలో హోం స్టేలకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తిరుపతి చెరువులకు, విజయవాడ కెనాల్స్‌కు, విశాఖ బీచ్‌కు ప్రసిద్ధి అన్నారు. రానున్న రోజుల్లో తిరుపతి వెడ్డింగ్ డెస్టినేషన్ హబ్‌గా అవతరిస్తుందన్నారు. తిరుపతి, విశాఖ, అమరావతిలను మెగా సిటీలు తీర్చిదిద్దుతామన్నారు. కుప్పంలో విజయవంతమైన సంజీవని పథకాన్ని ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున న్నట్లు తెలిపారు. ఏ.రంగంపేట హైస్కూల్, జూనియర్ కళాశాల కేంద్రంగా విద్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా చెత్త నుండి సంపద సృష్టికి చర్యలు తీసుకుంటున్నామనీ, (హెల్తీ, వెల్తీ, హ్యాపీ) ఆరోగ్యకరమైన గ్రామీణ సమాజాన్ని తయారు చేయనున్నట్లు తెలిపారు.

# వైభవంగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం

**-అశేషంగా పాల్గొన్న భక్త జనం**
**-ఎదురుసేవకు విశేష స్పందన**



ఎదరుసేవ మండపం వద్ద స్వామి అమ్మవార్లను దర్శించుకున్న కోలా దంపతులు

శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో నిర్వహించే ఉత్సవాల్లో మకర సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. మంగళవారం సోమాస్కందమూర్తి అయిన శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవేరి జ్ఞానమ్మ అమ్మవార్ల గిరిప్రదక్షిణంలో పాల్గొన్నారు. సుమారు 21 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శుకబ్రహ్మాశ్రమం సమీపంలోని మున్సిపల్ ప్రధాన నీటి సరఫరా విభాగం వద్ద వేలాది మంది భక్తులు ఎదురుసేవలో పాల్గొన్నారు. అంతేకాక ఇదో మేళాలా మారింది. సాయంత్రం మూడు గంటల నుంచే గిరి ప్రదక్షిణకు వెళ్ళిన భక్తులు తిరిగి రావటం కనబడింది. పట్టణంలోని ప్రజలకు ఎలాంటి ఆహ్లాదం సమకూర్చే స్థలాలు లేదు కాబట్టి ఎదురుసేవను ఓ మేళాగా మలచుకున్నారు. సువర్ణముఖి నదిలోని ఇసుక తిన్నెల్లో పట్టణానికి చెందిన పురుషులు, స్త్రీలు కలసి సంబరాలు జరుపుకున్నారు. రక రకాలైన ఆటలు, పాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఇదో జాతరగా ఇక్కడకు మజిలి దుకాణాలు చేరుకున్నాయి. స్వామి అమ్మవార్లు గిరిప్రదక్షిణం ముగించుకొని రావటంతో శుకబ్రహ్మాశ్రమం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరాజు, స్వామి అమ్మవార్లను మోసే కార్యక్రమాల్ని చేపట్టారు.

**అన్నదానాలు:**

గిరి ప్రదక్షిణం సందర్భంగా కొండ కొనల్లో పలువురు అన్నదాన కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. వేయి లింగాల కోన వద్ద స్వయుభువు స్వామి ఏర్పాటు చేసిన గోశాలలో వందలాది కిలోల పెసల పప్పుతో తయారు చేసిన పాయసాన్ని పంపిణి చేసారు. వేడాం వద్ద పట్టణ ప్రముఖుడు



ఎదురు సేవలో భక్తుల సందడి

తీగల కోటేశ్వరరావు జ్ఞాపకార్ధం వారి కుమారులు స్వామి అమ్మవార్లను మోసే బోయిలకు చక్కగా భోజనం ఏర్పాటు చేశారు.అలాగే సుమారు రెండు వేల మంది భక్తులకు కూడా సహాపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్ని భాను ప్రకాష్ పర్యవేక్షించారు. కాగా దర్వాజ వారి తోట వద్ద ప్రతి ఏడాది సంక్రాంతి, శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించే గిరి ప్రదక్షిణ సందర్భంగా అన్నదానం జరపటం ఆనవాయితి ఈ మేరకు శుక్రవారం దర్వాజ వారి తోట వద్ద భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. స్వర్గీయ దర్వాజ రమేష్ వారి కుంటుంసభ్యులు సోదరులు అన్నదానంను పర్యవేక్షించారు.

**గొబ్బెమ్మల నిమజ్జనం:**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటి నందు గొబ్బెమ్మను ప్రతిష్టించటం కనుమ పండుగ రోజు నిమజ్జనం చేయటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో గతంలో పట్టణంలోని సువర్ణముఖి నది వద్ద నిమజ్జనం జరిపే వారు. మారుతున్న కాలానుగుణంగా గిరిప్రదక్షిణం రోజు మున్సిపల్ ప్రధాన నీటి సరఫరా పార్కు వద్ద నిమజ్జనాన్ని చేపడుతున్నారు. అక్కడ శుక్రవారం రాత్రి సువర్ణముఖి నదిలో గొబ్బెమ్మను నిమజ్జనం జరిపారు. ఈ సంబరాలు మిన్నుముట్టాయి. మహిళలు గొబ్బి పాటలు పాడుతూ చూపరుల్ని ఇట్టే ఆకట్టుకున్నారు.

**ఎదురు సేవ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన గిరిప్రదక్షజణ శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా శుకబ్రహ్మ శ్రమం సమీపంలోని పదహారుకాళ్ళ మండపం వద్ద స్వామిఅమ్మవార్లను కొంత సేపు విడిది నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాన్ని భక్తులు దేదీప్యమానంగా ముస్తాబు చేశారు. ఏడాదిలో రెండు సార్లు మాత్రమే కైలాసనాధుడు ఇక్కడకు వస్తారు కాబట్టి విశేషంగా హారతులిచ్చారు. తీర్థప్రసాదాలను అందించారు. కాగా పట్టణానికి చెందిన వేలాది మంది ఎదురుసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వర్ణముఖి తీరం భక్తుల రాకతో ఓ మేళాగా మారింది. మజిలీ దుకాణాలు, తినుబండారాలు ఎంతో ఆహ్లాదం చోటు చేసుకుంది.

# పట్టీల కోసం పోటెత్తిన యువత -ఉత్కంఠభరితంగా జల్లికట్టు




రామచంద్రాపురం, జనవరి 16 ప్రభాతవార్త: పట్టీలను కైవశం చేసుకునేందుకు పోటెత్తిన యువత పోరాటం చేశారు. సంక్రాంతి సంబరాలలో అరుదైన ఘట్టం పశువుల పండుగను గ్రామీణ యువత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని బొప్పరాజుపల్లిలో జల్లికట్టు సంబరాలను వైభవంగా నిర్వహించారు. పాడి రైతు ఎద్దుకు కట్టిన పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువకులు పోరాటమే చేశారు. ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయి. జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఏడాదికి ఒకమారు పాడిరైతులు జరుపుకునే పశువుల పండుగ రోజున ఏరువాకలో తమకు చేదోడుగా నిలిచి పండిన పంటలను ఇంటికి చేర్చే కాడెద్దులకు పూజలు జరిపించి వాటిలోని ఉత్సాహాన్ని, పౌరుషాన్ని వెలికితీయడమే లక్ష్యంగా జల్లికట్టు సంబరాలు నిర్వహించారు.

# పట్టీల కోసం పల్లె జనం కుస్తీలు

**పుల్లయ్య గారి పల్లెలో జల్లికట్టు సంబరాలు- పలువురికి స్వల్ప గాయాలు**

చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: కొమ్ములకు కట్టిన పట్టీలను సొంతం చేసుకునేందుకు జనం కుస్తీలు పడ్డారు. మండల పరిధిలోని పుల్లయ్య గారి పల్లిలో జల్లికట్టు సంబరాలు అంబరాన్న ంటాయి. రాష్ట్ర స్థాయిలో ఖ్యాతి గాంచిన ఆరేపల్లి రంగంపేట జల్లికట్టు సంబరాలు అనివార్య కారణాలతో నిలిపివేశారు. దీంతో జనం పుల్లయ్య గారి పల్లికి పోటెత్తారు. ఏడాది పొడవునా రైతులు కష్టపడి పంటలు పండించడంలో పాడి పశువులు ఎంతగానో సహకరిస్తాయి. ఆ మేరకు పండించిన పంటలు సంక్రాంతికి ఇంటికి చేరుతాయి. ఏడాది పొడవునా తమకు సహకరించిన పాడి పశువులను కనుమ రోజున ఉదయాన్నే నీటితో కడిగి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేస్తారు. పశువులు సంక్రాంతి సమయంలో పౌరుషంతో రంకెలు వేస్తుంటాయి. ఈ క్రమంలో పోట్లగిత్తల కొమ్ములకు అందంగా మలచిన చెక్క పట్టీని కొమ్ములకు కట్టి జనంలోకి వదిలిపెడతారు. ఆ మేరకు రంకెలేస్తున్న పోట్లగిత్తను నిలువరించి కొమ్ములకు కట్టిన పట్టీని సొంతం చేసుకునేందుకు యువకులు పోరాటం చేశారు. పుల్లయ్యగారి పల్లిలో జరిగిన జల్లికట్టు సంబరాలకు యువత పోటెత్తిన ఉత్సాహంతో ముందుకు దూకారు. ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయి. ఒక వ్యక్తి తలకు గాయం కావడంతో అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు.



# పోటా పోటీగా నేతల ఉత్తుత్తి'షో'!

**-పదవుల కోసం ఇప్పటికీ అయోమయంలోనే సీనియర్లు**

**ప్రభాతవార్త-తిరుపతి:**

ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కాదని,..మీడియాల్లో ఫోటోలు వేసుకుని ప్రచారం చేసుకుంటే సరిపో దని... ప్రజలతో మమేకమై పార్టీకోసం కష్టపడే వారే అధినేతలని స్వయంగా టిడిపి జాతీయ అధినేత, సిఎం చంద్రబాబునాయుడు, యువనేత నారాలోకేశ్ చెబుతున్నా ఇవేమీ నేతలు వినిపించుకునే పరిస్థితిలో లేరు. ఏకంగా కొందరు నేతలు అధినేత దృష్టిని ఆకర్షించడానికి ఫోటోలు, ఫ్లెక్సీలు, పోస్టర్లు వేసుకుని హంగామా చేస్తుండటంతో అధినేత అసహనం చెందినట్లు తెలిసింది. జనంతో ఉండాలని, జనం కోసం పనిచేయాలని, పార్టీలో కార్యకర్తల బలం ఉండే నాయకుడికే పదవి అనేది ఆ ఇద్దరు ముఖ్యనేతలు ప్రకటించేశారు కూడా.అయినా కొందరు నేతలు పార్టీ పేరు చెప్పుకుని తమ పబ్బం గడుపుకుంటున్నారనేది చంద్రబాబుకు సమాచారం అందింది. అలాంటి వారిని పూర్తిగా పదవులకు పక్కన పెట్టేశారు. ఇరవైనెలల క్రిందట ఎన్‌డిఎ కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కొలువుదీరినా ,చంద్రబాబు సొంత జిల్లాలో పార్టీలో సీనియర్లకు పదవులు మాత్రం దక్కలేదనే నిరాశలో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్నికల ముందు పార్టీలో చేరిన ఇతర నాయకులను పిలచి మరీ పదవులు కట్టబెట్టిన అధినేత పార్టీనే నమ్ముకున్న వారికి ఉత్తచేయి చూపుతూన్నాడనే ఆవేదన వెళ్ళగ్రక్కుతున్నారు. రాష్ట్రకమిటీలో కూడా తిరుపతి నేతలకు పదవులు ఇచ్చే అవకాశం లేదనేది పార్టీఅధిష్టానం యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా అధినేత చంద్రబాబు భర్తీచేసిన పలు కీలకమైన నామినేటెడ్ పదవుల్లో సొంత జిల్లాలో తిరుపతి,చిత్తూరుజిల్లాల్లో నేతలకు పదవులు అప్పగించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మూడునాలుగుదశాబ్దాలుగా పార్టీకోసం కష్టపడిన నేతలే వెనుకబడి ఉన్నారు. అయినా ఇప్పటికీ తిరుపతి నేతలకు మాత్రం మొండిచేయే. తిరుపతి నుండి రాష్ట్ర కార్యదర్శులు సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతియాదవ్, ఎన్‌బి సుధాకర్‌రెడ్డి, బుల్లెట్‌రమణ, ఇనుకొండ సుబ్రమణ్యం, మబ్బుదేవనారాయణరెడ్డి,దంపూరి భాస్కర్‌యాదవ్, బి.శ్రీధర్‌వర్మ,కంకణాల రజినీకాంత్‌నాయుడు, చిత్తూరు నుండి ఇద్దరు నేతలు, శ్రీకాళహస్తి నుండి ఇద్దరు నేతలు, నగరి నుండి ఇద్దరు నేతలు, సత్యవేడు నుంచి ఇద్దరు నేతలు, పూతలపట్టునుండి ఇద్దరు నేతలు, వెంకటగిరి,జిడినెల్లూరు నియోజకవర్గం నుండి కొందరు నేతలు పదవులు ఆశిస్తున్నా ఎవరికి దక్కుతాయనేది మాత్రం వారిలో ఉత్కంఠ రేపుతోంది.

**గోమాతలకు పూజలు నిర్వహించిన ఇఓ**

# కాణిపాకం గోశాలలో ఘనంగా కనుమ వేడుకలు

కాణిపాకం, జనవరి 17 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పుస్కరించుకుని కనుమ రోజు శు క్రవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం గోశాలలో కనుమ వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ, కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా కనుమ పండుగ సందర్భంగా ఆలయ గోశాలలో కనుమ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.



**గోశాలలో గోమాతలకు పూజలు నిర్వహిస్తున్న ఈఓ, అధికారులు,**

ఈమేరకు దేవస్థానం గోశాలలో వున్న పశువులకు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పచ్చగడ్డిని, అరటిపండ్లు, బెల్లం, నానబెట్టిన బియ్యాన్ని గోమాతలకు మేతగా అందించారు. అనంతరం అలాగే గోమాతలను గోశాల నుండి మంగళవాయిద్యాల నడుమ ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాల మాడావీధుల చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, గోశాల ఏఈఓ ధనుంజయ, ఆలయ సూపరిన్‌టెండెంట్‌లు శ్రీధర్‌బాబు, వాసు, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్‌గురుకుల్, స్థానాచార్యులు, వేదపండితులు, ఉభయదారులు, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# వేటకొచ్చిన వెంకన్న

**కనుమరోజు ఆహ్లాదంగా స్వామివిహారింపు**





తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి: కనుమపండుగ సందర్భంగా పాతజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వేంకటేశ్వర స్వామి అడవిలో శుక్రవారం మధ్యాహ్నం వేటాడారు. పార్వేట మండపం అటవీప్రాంతంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన అడవి జంతువుల ప్రతిమలను ఈటెలతో వేటాడినట్లు అర్చకులు మూడుసార్లు ముందుకు వెళ్లి వెనక్కువచ్చి బాణాలు వేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ,అధికారులు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## గంగా భవానీకి రాహుకాలాభిషేకం

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 16 ప్రభాతవార్త:



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో వేద ఆలయ అర్చకులు, పండితులు గోవర్ధనశర్మల ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం భక్తులను అలరించింది. పలమనేరు నవీన్‌కుమార్ అతని మిత్రబృందం అన్నదానానికి కూరగాయలను విరాళంగా అందించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, అర్చక, అధికార, సిబ్బంది సేవలందించారు.

## గణనాధుని దర్శించుకున్న కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, జనవరి 17 ప్రభాతవార్త:



కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ కుమార్ శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ కోదండపాణి,టెంపుల్ ఇన్స్ పెక్టర్ బాలాజినాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల

కాణిపాకం,జనవరి 17 ప్రభాతవార్త:

చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, కుటుంబసభ్యులతో కలసి గురువారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఆయన కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్ పెక్టర్‌లు బాలాజినాయుడు, రవి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక గోంసంరక్షణ ట్రస్ట్‌కు లక్ష విరాళం

కాణిపాకం, జనవరి 17 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ భక్తురాలు శుక్రవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు తిరుపతికి చెందిన శ్రీలక్ష్మీ సౌమ్య అనే సూపరెండెంట్ కోదండపాణి, భక్తురాలు ఈపథకానికి లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్ పెక్టర్ బాలాఇజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం

కాణిపాకం, జనవరి 17 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారికి గురువారం రాత్రి గ్రామోత్సవంను అత్యంత ఘనంగా నిర్వహించారు. కాణిపాకం ఆలయంలో మకర సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా స్వామివారికి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం పుష్పకావళ్ళ యువజన సంఘం ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయంలో ఉదయం స్వామి వారం మూలవిరాట్‌కు ఉభయదారులచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అలంకరించిన మూషిక వాహనంపై స్వామి, అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాలు నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్‌లు వాసు,కోదండపాణి అర్చకులు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు, ఉభయదారులు బాలకృష్ణ. గోపినాధన్,తదితరులు పాల్గొన్నారు.

## బాస్ క్యాలెండర్ ఆవిష్కరణ

పలమనేరు, జనవరి 16 ప్రభాతవార్త:



పలమనేరు అభ్యుదయసేవా సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కనుమ పండగ సందర్భంగా శుక్రవారం స్థానిక బాస్ కార్యాలయంలో పలమనేరులో హైకోర్టు న్యాయమూర్తి గంగయ్య నాయుడు ఆవిష్కరించారు. బలిజ సంఘం కల్యాణ మండపానికి గంగయ్యానాయుడు స్థలం విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న బలిజ అభ్యుదయ సేవా సంఘం15 వార్షికోత్సవం పలమనేరు పిజెసి కల్యాణమండపంలో వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి బలిజ, కాపు కుల ప్రముఖులు హాజరై తమ సూచనలు సలహాలు అందజేస్తారని వివరించారు. బలిజ కులస్తులు అధిక సంఖ్యలో మాజరై విజయవంతం చేయాలని కోరారు. సంఘం గౌరవ అధ్యక్షుడు సుధాకర్, అధ్యక్షుడు రూపేష్, ఉపాధ్యక్షుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అక్కం గారి కిరణ్ ప్రధాన కార్యాదర్శి గంటా ధైవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు డివిజన్

## వైస్ ఎంపీపీకి రామిరెడ్డి ఘన సన్మానం

రైల్వే కోడూరు, జనవరి 16 ప్రభాతవార్త:



రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డికి శుక్రవారం ఆయన స్వగ్రామం అగ్రహారంలో ఘనంగా వైసీపీ నాయకులచే సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలచే సన్మానం జరగడం పూర్వజన్మ సుకృతమని వారు తనపై చూపిస్తున్న ప్రజాభిమానం మరువరానిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, కొప్పల శంకరయ్య, నాయని హరికృష్ణ రెడ్డి, నూక మహేశ్వర్ రెడ్డి, అనంతరాజుపేట మైనారిటీ నాయకులు షఫీ, రమణారెడ్డి మరియు పలువురు వైసీపీ కార్యకర్తలు రామిరెడ్డి ధ్వజారెడ్డిని పూలమాలతోనూ శాలువాలతోను ఘన సన్మానం నిర్వహించారు.

## రాష్ట్ర అధినాయకులతో పంతగాని మంతనాలు



రైల్వే కోడూరు, జనవరి 16 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును, ఐటీ శాఖమాత్యులు నారా లోకేష్‌ను రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ సీఎం స్వగ్రామమైన నారావారి పల్లెలో భోగి పండుగను సంతరించుకుని వారి ఇరువురికి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్ష పాలన నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా పశువుల పండుగ

రామకుప్పం,జనవరి 16 ప్రభాతవార్త:



రామకుప్పం మండలంలో సంక్రాంతి కనుమ సందర్భంగా పశువుల పండుగను స్థానిక రైతులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం పశువులను శుభ్రం చేసి రంగురంగుల పూలతో అలంకరించారు. గ్రామ దేవత గంగమ్మ ఆలయం వద్ద పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. మండల కేంద్రంలో దేవరెద్దులను రైతు సంఘం ఆధ్వర్యంలో రెడ్డి వీధి నుంచి ఊరేగింపుగా దిగువీధిలోని గంగమ్మ ఆలయం వద్ద విశేష పూజలు చేసి శివాలయం వీధిలో పశువులను పరుగులు తీయించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పరుగులు తీస్తున్న పశువులను చూసి కనువింపు చేసుకున్నారు.

## కుప్పంలో మూడు వారాంతపు రైళ్లకు స్టాపింగులు

కుప్పం జనవరి 16 ప్రభాతవార్త:

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 18వ తేదీ ప్రారంభించే మూడు వారాంతపు స్పెషల్ ట్రైన్‌లకు సంబంధించి కుప్పంలో స్టాపింగ్ కేటాయించనున్నారు. ఎస్ఎం విటి బెంగళూరు అస్సాంలోని అలిపూర్దార్ మధ్య తిరిగే అమృత భారత్ ఎక్స్ ప్రెస్ రైలు, బెంగళూరు పశ్చిమబెంగాల్‌లోని రాధికాపూర్ మధ్య తిరిగే రైలు, అలాగే బెంగళూరు పశ్చిమబెంగాల్‌లోని బాలుర ఘాట్‌లో మధ్య తిరిగే వారాంతపు ఎక్స్ ప్రెస్ రైళ్లకు సంబంధించి కుప్పంలో స్టాపింగులు కేటాయించనున్నారు

## హంద్రీనీవా జలాలతో మణీంద్రం చెరువు మరవ

రామకుప్పం,జనవరి 16 ప్రభాతవార్త:



మండలంలోని మణీంద్రం చెరువుకు హంద్రీనీవా జలాలు పుష్కలంగా చేరడంతో శుక్రవారం మరవ వెళ్ళింది. మండలంలో అతిపెద్ద చెరువుల్లో ఒకటైన మణింద్రం చెరువు నిండుకుండలా పొంగి పొరలుతుంటే స్థానిక రైతుల ఆనందం వెల్లి విరిసింది. దశాబ్దాల కలను సాకారం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో శ్రీశైలం నుంచి 735 కిలోమీటర్ల మేర కుప్పం ప్రాంతానికి నీరును తరలించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. చెరువు కట్ట పైన ఇరువైపులా ముళ్ళ కంపలను స్థానికులు శుభ్రం చేసి పూజలు చేసేందుకు సంసిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీరాములు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దూడల మైలేరుకు విశేష స్పందన

బైరెడ్డిపల్లి జనవరి 16 ప్రభాతవార్త:



బైరెడ్డిపల్లి మండలంలో దూడల మినీ మైలేరు పండుగ నిర్వహించడం జరిగినది.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జరుపుకొనేటటువంటి ఈ ఎద్దుల పండుగ ఆవు దూడలకు పూజలతో ప్రారంభమై పోటీలతో ముగుస్తుంది. ఈ పండుగలో ఉత్సాహంగా దూడలను పోటీలలో పాల్గొనే విధంగా ఏర్పాటు చేసి బహుమతులను ప్రధానం చేయడం ఆనవాయితీ. ఫిబ్రవరిలో మైలేరు పండుగను జరుపుతున్నట్లు మైలేరు పండుగ కమిటీ కార్యనిర్వాహకులు తెలియజేశారు.ఇ దూడల పోటీలకు బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల మైలేరు పండుగ కమిటీ అధ్యక్షుడు బైరెడ్డి అమర్నాథ్‌రెడ్డి, మండల నాయకులు భువనచంద్ర గౌడు, ధనుంజయ గౌడు, తదితరులు పాల్గొన్నారు.

## మినీ లారీ ఢీ...మైనర్ బాలిక మృతి!

బైరెడ్డిపల్లి జనవరి 16 ప్రభాతవార్త:

బైరెడ్డిపల్లి మండల సమీపంలోని మరవంక మలుపు వద్ద మినీ లారీ గుద్దుకోవడంతో బాలిక మృతి చెందింది. తమ పొలం వద్ద నుండి పాలు సేకరించి టీవీఎస్ హెవీ డ్యూటీ ద్విచక్ర వాహనంలో వస్తున్న హిమప్రియ (17)మృతి చెందినది. బైరెడ్డిపల్లి మండలం కురవీధి కి చెందిన జైచంద్ర కుమార్తె అయినటువంటి మృతురాలు,ప్రతిరోజు తమ పొలం వద్ద నుండి సాయంకాల సమయాలలో పాలు తెస్తుంటుంది, ఇదే క్రమంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మిట్టపల్లి రోడ్డు నుండి ఎన్ హెచ్ 42 రోడ్లోకి ప్రవేశిస్తుండగా,వేగంతో వచ్చినటువంటి మినీ లారీ గుద్దుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందినది. బైరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చందన ప్రియ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లోకం సుభిక్షం కోసం క్షత్రియుల హోమాలు

చౌడేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:



గ్రామ ప్రజలు, లోకమంతా చల్లగా వుండాలని క్షత్రియులు యజ్ఞ, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. చౌడేపల్లి పరిధిలోని కొత్తవీరపల్లిలో దాదాపు 40క్షత్రియ కుటుంబాలు నివశిస్తున్నాయి. కొన్నాళ్ళుగా గ్రామంలో అశకనాలు జరుగుతున్నాయని ఊరంతా కలసి దోషనివారణ కోసం గ్రామంలో హోమాధి కార్యక్రమాలు చేయాలని తలచారు. దీంతో శృంగేరీ అనుబంధ వేదపండితులచే క్షత్రియుల ఆధ్వర్యంలో హోమాలు, అష్టదిగ్బంధన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ దేవత గంగమ్మ ఆలయంలో నాగదోష నివారణ పూజలు, శ్రీరామాలయం ఎదుట గురు, వినాయక పూజలు, చండీహోమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. కార్యక్రమం జరిగిన 3రోజులపాటు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు. గ్రామంలోని క్షత్రియులు పాల్గొన్నారు.

## రంకెలేసిన గోడెగిత్తలు ఉరకలేసిన కుర్రకారు

చౌడేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:

కోడె గిత్తలు పౌరుషంతో రంకెలేయగా, కుర్రకారు ఉరకలేసి వాటిని అదుపు చేసేందుకు తంటాలు పడ్డారు. మండల వ్యాప్తంగా పశువుల పండుగను కన్నుల పండుగలా జరుపుకొన్నారు. మండలంలోని శెట్టిపేట, పొదలపల్లి, చారాల, ఒదులపేట, దిగువపల్లి, కొలింపల్లి తదితర గ్రామాల్లో పశువుల పండుగను జరుపుకొన్నారు.



## ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఓబులవారిపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:



కడప చెన్నై ప్రధాన రహదారి. కొర్లకుంట సంజీవపురం ప్రాంతాలలో వాహనాలను ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ నాయుడు తనిఖీ చేశారు. వాహనదారులు అధిక స్పీడు వెళ్లకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించిన రికార్డులు లైసెన్సులు తమ వద్ద ఉంచుకొని ప్రయాణం సాగించాలన్నారు ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే 11 వేల రూపాయలు జరిమానా విధించి కోర్టుకు పంపడం జరుగుతుందని అందువల్ల వాహ నాలుగు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. మండలంలో ఓబులవారిపల్లి ప్రాంతాలలో ఎక్కడ చట్ట వ్యతిరే కార్యక్రమాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.ఆయన వెంట ఓబులవారిపల్లి పోలీస్ సిబ్బంది ఉన్నారు

## వైభవంగా కనుమ పశువుల పండుగ

పలమనేరు, జనవరి 16 ప్రభాతవార్త:

సంక్రాంతి సంబరాల్లో భాగంగా చివర రోజైన శుక్రవారం కనుమ పండుగ సంబరాలు పలమనేరులో వైభవంగా జరుపుకున్నారు. ముఖ్యంగా కనుమ పశువుల పండుగ కావడంతో పశువులను నీటితో శుభ్రం చేసి రంగురంగుల పూలతో అలంకరించారు. గోమాతల కాళ్ళకు పసుపు కుంకుమలు రాసి టెంకాయ కర్పూరాలతో హారతులచ్చి పూజలు చేశారు. గోమాతల ఆశీస్సులు తమకు ఎల్లకాలం ఉండాలని అన్న ప్రసాదాలు తినిపించి భక్తి శ్రద్ధలు చాటుకున్నారు. అనంతరం డప్పులు వాయిద్యాలతో వీధుల్లో ఊరేగించి సంబరాలు జరుపుకున్నారు. పశువులకు పరుగుపందాలు నిర్వహించి పిల్లల నుండి పెద్దల వరకు ఈలలు కేరింతలతో గడిపారు. గృహస్తులు ఇళ్ళలో వంటలు వండుకొని చుట్టుపక్కల ప్రాంతాలో విహార యాత్రలకు వెళ్ళి విందులు వినోదాలతో గడిపారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ కనుమ పండుగ సంబరాలు విశేషంగా జరిగాయి.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## అలరించిన రంగవల్లుల పోటీలు

కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని పంచాయతీ కేంద్రమైన బంగానత్తం గ్రామంలో సర్పంచ్ రోహిత్ రవి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రంగవల్లుల పోటీలను నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ డైరెక్టర్ మల్లానూరు ప్రేమ్ కుమార్ హాజరయ్యారు. మహిళలు, యువతులు అధిక సంఖ్యలో హాజరై రంగురంగుల ముగ్గులను చిత్రీకరించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు ఈ సందర్భంగా ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు ,గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంస్కృతి... సాంప్రదాయాలను మరువరాదు

-ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం జనవరి 16 ప్రభాతవార్త:



ఎంత ఆధునిక యుగంలో ఉన్నా ప్రజలు సంస్కృతి, సాంప్రదాయాలను మరువరాదని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కంగుంది గ్రామంలో నెలరోజుల పాటు నిర్వహించిన ధనుర్మాస భజన కార్యక్రమాలు విజయవంతంగా ముగియడంతో గ్రామంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు, హరికథ కాలక్షేపాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతులకు ఎంతో ముఖ్యమైన పండగ అన్నారు.ఈసారి కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు నాయుడు ద్వారా కుప్పం ప్రాంత రైతులు అసలు సిసలైన సంక్రాంతి పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కుప్పంలో కరువు చాయలు లేకుండా కృష్ణాజ లాలు తెచ్చి ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు చేశారన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్, విద్యావేత్త చొక్కలింగం, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, గంగమ్మ గుడి చైర్మన్ బిఎంకె రవిచంద్ర, నేతలు డాక్టర్ వెంకటేష్, సత్యేంద్ర శేఖర్, కన్నన్, ఆర్ముగం,విసీ మంజునాథ్, దివాకర్, అనసూయ వేణుగోపాల్, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు ఏఎంసీ చైర్మన్

కుప్పం జనవరి 16 ప్రభాతవార్త:



సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలో రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లభిం చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎయంసి చైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు .గురువారం ఆయన కుప్పంలోని చంద్రన్న మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా యార్డ్ కు వచ్చిన రైతులతో ఆయన మాట్లాడారు. అనంతరం వ్యాపారస్తులతో మాట్లాడుతూ ఇతర చోట్ల పంటలకు ఏ ధర ఉన్నదో అదేవిధంగా చెల్లించాలని సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు వితరణ

కుప్పం,జనవరి 16 ప్రభాతవార్త:



మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కేంద్రమైన మ మల్లానూరులో పారిశుద్ధ్య చేపడుతున్న మహిళా కార్మికులకు స్థానిక నాయకుడు రాజ్‌కుమార్ సంక్రాంతి పండుగ సందర్భంగా ఉచితంగా దుస్తులు, నగదును అందజేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు తన వంతు సాయం అందించినట్లు ఆయన చెప్పారు.

## ఘనంగా కనుమ పండుగ

శాంతిపురం జనవరి 16 ప్రభాతవార్త:



శుక్రవారం మండల పరిధిలో ఘనంగా కనుమ పండుగను నిర్వహించారు. సాంప్రదాయ ప్రకారం ఆవులు,దూడలకు ప్రత్యేక అలంకరణ చేసి గ్రామాల్లో పరుగు పందాలు నిర్వహించారు .అయితే గతంలో ఉన్న విధంగా నాటి ఎద్దులు లేకపోవడంతో పశువుల పండక్కి పెద్దగా ఆకర్షణ కల్పించలేదు. గ్రామాల్లో ఉన్న పాడి ఆవులను అలంకరించి పండగ నిర్వహించారు. మండల పరిధిలోని బోయినపల్లిలో తువ్వాల్ పండుగ నిర్వహించారు. అలాగే కర్లగట్ట శాంతిపురం, ఎం.కెపురం ఆరిముత్తనపల్లి గ్రామాలతో పాటు పలుచోట్ల కనుమ పండుగను నిర్వహించారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

కుప్పం జనవరి 16 ప్రభాతవార్త:

సాయి మాత సేవ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ ఆదివారం కుప్పం బాలుర హైస్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్ బాబు తెలిపారు. కంటి జబ్బులతో బాధపడేవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 939183399 నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు

## కొత్తపేటలో ఘనంగా రంగవల్లుల పోటీలు

కుప్పం, జనవరి 16 ప్రభాతవార్త:



కుప్పం మున్సిపాలిటీ కొత్తపేటలో శుక్రవారం టిడిపి యూనిట్ ఇన్చార్జ్ అప్పు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పెద్ద ఎత్తున రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పిల్లలకు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు .అలాగే మ్యూజికల్ చైర్స్ కాంపిటీషన్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం సంప్రదాయం పద్ధతిలో పశువులను ప్రదర్శించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, నాయకులు ప్రభాకర్, మంజు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుప్పంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి:గోపీనాథ్

కుప్పం జనవరి 16 ప్రభాతవార్త:



విజయనగర సామ్రాజ్య అధినేత శ్రీకృష్ణదేవ రాయల 555వ జయంతి వేడుకలను శనివారం కుప్పంలో ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీకృష దేవరాయల బలిజ సేవా సంఘం అధ్యక్షుడు గోపీనాథ్ తెలిపారు. శనివారం ఉదయం అమరావతి కాలనీ సమీపంలో సీఎం చంద్రబాబు నాయుడు బలిజ కులస్తులకు కేటాయించిన స్థలంలో ఉన్న రాయలవారి విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని బలిజ కులస్తులు అందరూ ఈ కార్యక్రమాన్ని హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ప్రభాకర్, సత్యేంద్ర శేఖర్ ,మంజునాథ్ పాల్గొన్నారు.

## ఒంటరి ఏనుగు బీభత్సం!

వి.కోట, జనవరి 16 ప్రభాతవార్త:



వి.కోట మండలంలో పంట పొలాలపై ఏనుగులు దాడులు మొదలయ్యాయి.బుధవారం రాత్రి ఒంటరి ఏనుగు మండల పరిధిలోని మద్దిమకులపల్లి గ్రామ పంట పొలాలపై విరుచుకుపడింది.ఇదే గ్రామానికి చెందిన రైతులు నారాయణప్ప,సుబ్రహ్మణ్యం అరటి,పనస చెట్లను ధ్వంసం చేసింది.తిని తొక్కి నాశనం చేసింది.సుమారు 50 వేల రూపాయలకు పైగా పంట నష్టం జరిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఏనుగుల సమాచారం రైతులకు చేరవేయడంలో అటవీశాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు వాపోయారు.

## గిరి ప్రదక్షిణలో పోలీసుల సేవలు

శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించే గిరి ప్రదక్షిణలో భాగంగా శుక్రవారం కనుమపండగ సందర్భంగా నిర్వహించిన గిరిప్రదక్షిణ ఎదురుసేవలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ పొలిమేరల్లోని శుకబ్రహ్మాశ్రమం సమీపంలో స్వర్ణముఖి నది ఒడ్డున జరిగిన ఎదురు సేవ కార్యక్రమాలో భక్తులకు పోలీసులు విశేష సేవలందించారు.ఓ వైపు బందోబస్తుతో పాటు డివైయస్పి నరసింహామూర్తి, సిఐ ప్రకాష్‌కుమార్‌లు, నాగార్జునరెడ్డి,తిమ్మయ్యలతో పాటు వవెంకటేష్,రవి, వెంకటసుబ్బారెడ్డి, ఇమాన్యుల్ ప్రత్యేక పోలీసు బలగాలతో పాటు సిబ్బందితో చక్కటి బందోబస్తుతో పాటు నడవలేని వారికి కూడా సేవలందించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

తొట్టంబేడు, జనవరి 16 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి పట్టణంలోని మహమ్మదీయ మసీదులో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ క్యాలెండర్ శుక్రవారం మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి ఆ సంస్థ జిల్లా ఇంచార్జ్ షేక్ అమిర్ భాష మాట్లాడుతూ ఈ సంస్థ పది రాష్ట్రాల్లో వెలసి ఉందని, శుక్రవారం నమాజు తర్వాత ఈ క్యాలెండర్ను ఆవిష్కరించామన్నారు. తిరుపతి జిల్లా ఇన్చార్జ్ షేక్ అమీర్ బాష, గౌస్ మోదీన్, దావుద్ సాబ్,బాబూ, షబ్బీర్, కలామ్, ముజమ్మిల్ అహ్మద్, అబూబకర్, షకూర్ సాబ్ యజ్దానీ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభా పురస్కారానికి జగన్నాథం ఎంపిక

వరదయ్యపాలెం, జనవరి 16 ప్రభాతవార్త:



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో ప్రాచీన కవులైన శ్రీనాధుడు, ఏనుగు లక్ష్మణ కవి, కంచర్ల గోపన్న వారసులచే విజయవాడలోని విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న సాహితీ సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవంలో వరదయ్యపాలెంకి చెందిన ఉపాధ్యాయుడు, కవి, జానపద కళాకారుడు పొల్లూరు జగన్నాధంను జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కరించనున్నట్లు నిర్వాహకులు ఆహ్వానం అందించారు. తెలుగు అక్షర సేవలను, సాహిత్య, సాంస్కృతిక తపనను, సృజనాత్మక ప్రతిభను గుర్తించి అమూల్యమైన కృషికి గౌరవార్థంగా జగన్నాధంని ఎంపిక చేసినట్లు శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం ఆహ్వానపత్రంలో తెలియజేశారు. ఈ సందర్భంగా జగన్నాధం మాట్లాడుతూ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్‌కి, ఎంపిక కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## నిండ్ర సర్పంచ్‌చే పేదలకు వస్త్ర దానం

నిండ్ర, జనవరి 16 ప్రభాతవార్త :



శుక్రవారం నిండ్ర మండల సర్పంచ్ వసంత బాబురెడ్డి పేదలకు చీరలు,పంచ్‌లు పంపిణి చేసారు.ఈసందర్భంగా వసంత బాబురెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేదలకు వస్త్ర ధానం చేయడం ఆనావాయితగా పంపిణి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇలాగే ప్రతి సంవత్సరం సంక్రాంతికి పేదలను ఆదుకుంటామని అన్నారు.పెద్దఎత్తున పేదలు వచ్చిన వస్త్రలు తీసుకొని వెళ్ళారు.

## గట్టులో టీడీపీ నాయకుడు రమేష్ ఇంటిపై దాడి

పుత్తూరు రూరల్, జనవరి 16 ప్రభాతవార్త:

పుత్తూరు మండలం గట్టు గ్రామంలో టీడీపీ నాయకుడు రమేష్ ఇంటిపై దాడి చేయడమే గాక ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఫ్లెక్సీని చించి వేసిన సంఘటన బుధవారం అర్థరాత్రి జరిగింది. బాధితుడు రమేష్ కథనం మేరకు... గ్రామంలో గంగ జాతర సందర్భంగా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అయితే భోగి పండుగ రోజు గ్రామానికి చెందిన మురళి, క్రాంతి, శశి మద్యం తాగి ఫ్లెక్సీ వద్ద మూత్రం పోసేందుకు వెళ్ళడంతో ఇంట్లోని కుక్క అరిచిందన్నారు. ఎవరు వచ్చారని చూస్తే మీరు ఫ్లెక్సీపై మూత్రం పోసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, దీంతో తాను వారిని అరవడంతో తన్ను దుర్భాషలాడడమే గాక తన ఇంటిపై దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శేఖర్‌రెడ్డి తెలియజేశారు.



## అంతా శుభాలు జరగాలి

### తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:

కనుమపండుగరోజు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. నాలుగు రోజులు సిఎం స్వగ్రామం పర్యటనలో బిజీబిజీగా గడిపిన కలెక్టర్ శుక్రవారం తిరుమలేశుని దర్శనంతో కొంత విశ్రాంతి కలిగింది.

## ఒకరోజు బ్రహ్మోత్సవానికి

తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:



మాఘమాస సప్తమితిధి 25వతేదీ ఆదివారం ఒకరోజు బ్రహ్మోత్స వంగా జరిగే రథసప్తమి పర్వదినానికి తిరుమల ముస్తాబవుతోంది. ఒకేరోజు ఉదయం నుండి రాత్రి వరకు వరుసగా ఏడు వాహనాలపై ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదే విసమేతీత మలయప్పస్వామి దర్శనం ఇవ్వనున్నారు. ఈ మినీబ్రహ్మోత్స వానికి సామాన్యభక్తుల కోసం టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

## కేవీబీ పురంలో పశువుల పండుగ వేడుకలు

కేవీబీపురం, జనవరి 16 ప్రభాతవార్త:

మండలంలో భోగి, సంక్రాంతి జరిగింది. శుక్రవారం కనుమ పండుగను మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రతి రైతు ఇళ్ళ వద్ద పశువులను శుభ్రం చేసి వాటికి రంగులు వేసి పొంగలి పెట్టి వైభవంగా నిర్వహించారు. రైతులు తమ పంట పొలాల్లో పంటలు అభివృద్ధి చెందాలని పోలి చల్లారు. వ్యవసాయ పనిముట్లు సైతం శుభ్రం చేసుకుని వాటిని రంగు రంగుల ముగ్గులు వేసి వ్యవసాయ పనిముట్లు మొత్తం పూజలు చేశారు. తమ కష్ట సుఖాలను కుటుంబాలను వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడాలని వారు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గోవులకు పూజలు చేశారు.

## సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

విజయపురం, జనవరి 16 ప్రభాతవార్త:



మండలంలోని పన్నూరులో శుక్రవారం సంక్రాంతి సంబరాల్లో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. సంక్రాంతికి అలంకరించిన ఎద్దుల బండిలో సాంప్రదాయ దుస్తులతో గ్రామంలో తిరుగుతూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత రైతులకు హామీ ప్రకారం రైతు భరోసా అందించిందన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. అనంతరం గ్రామంలో యువత నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ టోర్నీలో విజేతలకు నగదు పురస్కారం అందించారు. అనంతరం శుక్రవారం మండలంలోని కనకమ్మసత్రం నుంచి మహారాజపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. టోర్నీలో క్రికెట్ విజేతలకు ప్రైజ్ మనీ అందించారు.కార్యక్రమంలో నగరి ఏఎంసీ చైర్మన్ రాజమ్మ, ఎంపీపీ లక్ష్మీపతిరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్, టీడీపీ నాయకులు గజేంద్ర నాయుడు, బాబు, రఘునాథరెడ్డి, బాలసుబ్రహ్మణ్యంరాజు, లోకేష్‌రాజు, రాజశేఖర్‌రాజు, దశరథరాజు, ఎస్సీ నాయకులు పురుషోత్తం, కపిల్, సామివేలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కతండోపతండాలుగా కదలి వచ్చిన భక్త జనం





శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తీశ్వరుని గిరి ప్రదక్షిణకు ఈ ఏడాది భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఈ ఉత్సవం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలతో ముడిపడి ఉందని ఈ ఉత్సవం రాబోవు శివరాత్రికి కైలాసగిరుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు తమ కళ్యాణానికి ఆహ్వానం అని స్థలపురాణంలో చెబుతున్నారు. అంతేకాక ఈ ఉత్సవానికి సంబంధించి గతంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విశదీకరించటమే కాకుండా, ఆయనే స్వయంగా గిరిప్రదక్షిణను నిర్వహించగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

**ఉత్సవంలో కొత్తదనం:**

శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలోనిర్వహించే ప్రతి ఉత్సవానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ నేపథ్యంలో గిరి ప్రదక్షిణకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉదయం ఉత్సవం తేరువీధిలోకి రాగా ఇక్కడ కోలాటాల బృందాలు,కేరళ వాయిద్యాలు, సంప్రదాయ సన్నాయి డోలు, మాస్‌ను ఆకట్టుకునే తప్పెట్ల మోతలు,డిజె సౌండ్ సిస్టం పాటలు ముందుకు సాగింది.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలా ఆనంద్,ఆలయ ఇఓ వారి సిబ్బంది తదితరులున్నారు.మేళ తాళాలు మంగళవాయిద్యాలు,సంప్రదాయ నృత్యాలతో ఉత్సవం ఉత్సాహంగా సాగింది. స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ సందర్భంగా జయరామారావు వీధిలో విశేష స్పందన వచ్చింది. సాధారణంగా పివిఆర్ గ్రూప్ కూడలి వద్ద ప్రతి ఏడాది భక్తులు నీరాజనాలు అందించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో మాజీ ట్రస్టుబోర్డు చైర్మెన్ శాంతారాంజెపవార్ ఇంటి వద్ద ఆయన కుటుంబాలకు చెందిన పివిఆర్ గ్రూప్స్ ఎండి ప్రతాప్‌రావు వి.పవార్, డైరెక్టర్లు పరమేశ్వరరావు వి.పవార్, జనార్థన్‌రావు జె.పవార్ వారి సోదరులు విశేష హారతులందించారు. కాగా నందమెడికల్స్ వద్ద స్వామి అమ్మవార్లకు పసుపు నీటితో స్వాగతం పలికారు. నంద సారధ్యంలో ప్రత్యేక కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు.

## కళ్యాణం నిరాడంబరంగా సాగాలి: మేరాజ్ సందేశాలు

శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త:



సబ్బెమేరాజ్ అనేది ఓ పండగ కాదని మేరాజ్ ద్వారా మనకు మహమ్మద్ ప్రవక్త నమాజును కానుకగా ఇచ్చారని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్‌లో ప్రార్థనల తరువాత 'సబ్బెమేరాజ్'కు సంబంధించి వివరించారు. మేరాజ్‌ను అల్లాహ్ ఆదేశాలతో మహమ్మద్ ప్రవక్తను అల్లాహ్ శరీరంతో పిలిపించుకున్నారన్నారు. ఇది ఎప్పుడు?ఎక్కడ? ఎలా జరిగిందనేది స్పష్టత లేదన్నారు. ఇస్లాం మతం నిబద్ధతను నేర్పుతుందన్నారు. ప్రవక్త జీవితం మనకు మార్గదర్శకమని ఆదర్శమని వివరించారు. నమాజు అల్లాహ్ ధ్యానంకే కాకుండా అల్లాహ్‌తో సరాసరి మాట్లాడటానికి నిదర్శనం అన్నారు.

## అంజూరు వారి మండపం వద్ద విడిది

శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త:



'ప్రతి ఏడాది గిరిప్రదక్షిణ సందర్భంగా స్వామి అమ్మవార్లను మోసిన బోయిలకు, గిరిప్రదక్షిణకు వచ్చిన భక్తులకు దేవస్థానం భోజనంను దేవస్థానంలో తయారు చేసి సరఫరా చేసేవారు.అయితే ఈ సారి సమయస్ఫూర్తితో ఇఓ డి.బాపిరాజు, శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ భోజనాలను అంజూరు మండపం వద్దనే తయారు చేయించారు. సమయానికి అందరికి భోజనాలు అందించారు. కమ్మగా తయారు చేసిన భోజనాలను వడ్డించి ప్రారంభించారు. అంజూరు వారి మండపం వద్ద స్వామి అమ్మవార్లను విడది చేసారు.అక్కడ ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి దంపతులు, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు భక్తులకు భోజనాలను వడ్డించి సేవలందించారు. టెంపుల్ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి,దఫేదార్ రాజా,ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ప్రధానార్చకులు సంబందం గురుకుల్, ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, వేదపండితులు మారుతీ శర్మ, చరణ్‌శర్మ, అర్చకులు గోవిందశర్మ, ఇఇ శ్రీనివాసులురెడ్డి, ఏఇఇ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు పాయసం వితరణ

శ్రీకాళహస్తి రూరల్,జనవరి 16 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహించే గిరి ప్రదక్షిణలో భాగంగా మంగళవారం భక్తులకు స్వయంభువు (సాంబ్రాణి స్వామి) నోరు తీపి చేయించారు. వేయిలింగాల కోన వద్ద ఏర్పాటు చేసిన గోశాల వద్ద భక్తులకు పెసలపప్పు బెల్లం,జీడిపప్పుతో తయారు చేసిన పాయసం, బెల్లంతో తయారు చేసిన పానకంను వేలాది మంది భక్తులకు వితరణ చేసారు. భక్తుల సౌజన్యంతో ఆయన సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## గ్రామాల్లో కన్నులపండువగా గిరిప్రదక్షిణ వేడుకలు

తొట్టంబేడు, జనవరి 16 ప్రభాతవార్త:



ప్రతి ఏడాది సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమపండుగ రోజున నిర్వహించే గిరిప్రదక్షిణ వేడుక అత్యంత ప్రజాదరణ పొందుతోంది. తొట్టంబేడు మండలంలోని రామచంద్రాపురం, శివనాధపురం, కొత్తకండ్రిగ, చిట్టత్తూరు, లక్ష్మీపురంల వద్ద స్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పందిళ్ల వద్ద వీరిని కొలువుతీరుస్తారు. గ్రామాల్లో ఉన్న ఉభయదారులు స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేకపూజలు చేసుకుంటారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. రామచంద్రాపురం గ్రామస్తులు ఇ.సుబ్బలక్ష్మమ్మ, గోపిల కుటుంబసభ్యులు ఉభయదారులుగా వ్యవహరించి ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు చేయించారు. పల్లకిలో స్వామిఅమ్మవార్లు రావడంతో శ్రీకాళహస్తి–పిచ్చాటూరు మార్గం రంగవల్లులతో నిండిపోయింది. ఓవైపు భక్తులు గిరిప్రదక్షిణకు అశేషసంఖ్యలోతరలిరావడంతో సందడి నెలకొంది. స్వామివారికి పూజలు నిర్వహించే చోట భక్తులకు పులిహోర,చక్కెరపొంగళి, దద్దోజనం, మజ్జిగ, నిమ్మరసం పంపిణీ వంటివి నిర్వహించారు.కైలాసగిరి కాలనీ వద్ద చెంచయ్య యాదవ్ కుటుంబ తరపున భక్తులకు గుగ్గిళ్లు,మజ్జిగను పంపిణి చేసారు. ప్రతి ఏడాది అంగరరంగ వైభవంగానిర్వహించే కార్యక్రమం కన్నుల పండువగా సాగింది.

# తిరుపతి డివిజన్

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో...మైన్ డైమండ్స్ షో ప్రారంభం



తిరుపతి, విద్య, జనవరి 16 ప్రభాతవార్త:

ప్రపంచంలోనే అతి పెద్ద, విశ్వసనీయమైన జ్యువెలరీ బ్రాండ్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తిరుపతి షోరూంలో ప్రతిష్టాత్మకమైన మైన్ డైమండ్స్ షో ను ఘనంగా ప్రారంభించింది.ఈ ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శన జనవరి 13 నుండి 18, 2026 వరకు కొనసాగనుంది.మలబార్ గ్రూప్‌కు చెందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న అంతర్జాతీయ జ్యూవెలరీ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది.ఈ నేపథ్యంలో తిరుపతి షోరూంలో అత్యాధునిక డిజైన్లతో రూపొందించిన ప్రత్యేక వజ్రాభరణాల సమాహారాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చింది.

## దామోధర్‌రెడ్డి మరణం బాధాకరం

పుత్తూరు రూరల్, జనవరి 16 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది దామోధర్‌రెడ్డి శుక్రవారం పరమపదించడం అత్యంత బాధాకరమని వైసీపీ సీనియర్ నాయకులు కుమారస్వామిరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి రోజా సోదరులు కుమారస్వామిరెడ్డి, పుత్తూరు మున్సిపాలిటీ వాటర్ ట్యాంకు వీధిలోని దామోధర్‌రెడ్డి స్వగృహానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పిం చారు.

## సంక్రాంతి వెలుగులు నింపాలి : మాజీ మంత్రి రోజా

పుత్తూరు రూరల్, జనవరి 16 ప్రభాతవార్త:



సంక్రాంతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కనుమ కమ్మనైన అనుభూతులు నింపాలని మాజీ మంత్రి రోజా అన్నారు. శుక్రవారం కనుమ పండుగను నగరి పట్టణంలోని తన స్వగృహంలో కుటుంబ సభ్యులు, బంధువులతో కలసి వైభవంగా నిర్వహించుకున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామిని కుటుంబ సభ్యులు, బంధువులతో కలసి దర్శించుకున్నారు. సంక్రాంతి అంటేనే ఆనందంగా గడపడం అని నిరూపించే విధంగా బంధువులందరితో చేరి సంబరాలు చేసుకున్నారు. అలాగే కనుకమ ప్రజలకు కమ్మనైన అనుభూతులను నింపాలన్నారు.

## 18న సీపీఐ శత వార్షికోత్సవ బహిరంగ సభ



బుచ్చినాయుడు కండ్రిగ, జనవరి 16 ప్రభాతవార్త:

ఈ నెల 18న ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ శత వార్షికోత్సవాల ముగింపు ర్యాలీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు చిన్నిరాజా, కత్తి ధర్మయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లా నుంచి 17వ తేదీ రాత్రి ప్రతి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త శనివారం సాయంత్రం 7 గంటలకు రేణిగుంట రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలన్నారు. రేణిగుంటలో బయలుదేరిన తరువాత నెల్లూరు మాత్రమే ఆగుతుందని, ఆ తరువాత నేరుగా ఖమ్మంలో ఆగుతుందన్నారు.

## పద్మానగర్ కాలనీలో విద్యుత్ వెలుగులు

రేణిగుంట,డిసెంబర్ 16 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం జి.పాలెం పంచాయితీ కుర్రకాలవ పద్మా నగర్ కొత్త కాలనీలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో కార్యదర్శి సుబ్బారెడ్డి దాదాపు 17 స్తంభాలకు వీధిలైట్ల విద్యుత్ లైన్ లాగించి వీధిలైట్లు ఏర్పాటు చేశారు. దీంతో పద్మా నగర్ కాలనీ రాత్రి విద్యుత్ దీపాల వెలుగులో జిగేలు మంటోంది. విష కీటకాలు, ఆకతాయిల ఆగడాలు, మందుబాబులు బహిరంగ మద్యపాన సేవనం జరుగుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో స్థానిక టిడిపి నేత రాజశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో వీధి దీపాలు వేశారు. ఇటీవల సిపిఎం అనుబంధ ఏఐటియుసి నేత కార్తీక్ ఆధ్వర్యంలో స్థానికులు కార్యదర్శి కాలనీలో సమస్యలపై అర్జీ సమర్పించారు. కాలనీవాసులు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్థానిక టిడిపి నేత రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి పేరుతో వసూళ్లు...

### చోద్యం చూస్తున్న అధికారులు!

రేణిగుంట,జనవరి 16 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం కుర్ర కాలవ కొత్త కాలనీలో కొంతమంది ఓ అసోసియేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధి పేరుతో నెల మామూలు వసూలు చేస్తున్నారు. అనధికారకంగా ఇలా వసూలు చేయడం తప్పని చెప్పే నాధుడే కరువయ్యారు. ప్రతి ఇంటి నుండి నెలకు 200 రూపాయలు వసూలు చేస్తున్నారు. వసూలు చేసిన డబ్బు తాముండే ప్రాంతాల్లో అభివృద్ధి చేసుకుంటూ కాలనీ పూర్తిగా విస్మరించారు. అభివృద్ధి పేరు చెప్పి వీధి రోడ్లు వేస్తాం, మోటాలు రిపేర్ చేయిస్తాం, విద్యుత్ లైట్లు వేయిస్తామని కాలనీవాసుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. పంచాయతీ చేయవలసిన అభివృద్ధిని వీరు చేయడం ఏమిటనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకుడి అండదండలతో ఇలా చేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు వీధిలైట్లు వేస్తే అది తమ ప్రతిభే అంటూ సదరు నాయకుడు ప్రసారమాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటున్నారు. 1.5 సెంట్ల భూమిలో ఇల్లు కట్టుకోవడానికి నిరుపేద దారిద్యరేఖ దిగువ ఉన్న పేదలకు స్థలాలు మంజూరు చేస్తే ఈ ప్రాంతంలో కొంత మంది మహానుభావులు పేద లబ్ధిదారుల వద్ద పాట్లు కొని రెండు ఫ్లాట్లు ఒకటిగా కలిపి డూప్లెక్స్ తరహా ఇంటిని నిర్మించినప్పటికీ రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదే కాలనీలో డూప్లెక్స్ తరహాలో ఇల్లు నిర్మించడానికి కరగాల్లు వేశారు. గత కొద్ది నెలల క్రితం ఓ చోట టిడిపి నాయకుడు పార్కు కోసం కేటాయించిన స్థలంలో గుడి పేరుతో ఆక్రమణకు పాల్పడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాలతో స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పార్కు కేటాయించిన స్థలంలో గుడి కట్టకూడదని వేరొక చోట స్థలం ఏర్పాటు చేస్తామని చెప్పడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సర్వే జరిపి నిజమైన లబ్ధిదారులను గుర్తించి, ఫ్లాట్లను కలిపి ఒకే ఇల్లు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

## పోలీసుల అదుపులో 9 మంది పేకాట రాయళ్ళు!

రేణిగుంట జనవరి 16 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి పర్యవేక్షణ నందు రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రూరల్ సీఐ మంజునాథరెడ్డి, గాజులమండ్యం ఎస్సై నాగరాజు తమ సిబ్బంది ద్వారా డ్రోన్ సహాయంతో పేకాట ఆడుతున్న 9మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని కొత్రమంగళం స్వర్ణముఖి ముళ్ళ పొదల్లో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 12,400 రూపాయల నగదు, 10 మొబైల్ ఫోన్లు, 05 మోటార్ సైకిల్లు, 52 ప్లేయింగ్ కార్డ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలం నుండి పారిపోయిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు

## కపిలతీర్థంలో సకల ఏర్పాట్లతో తర్పణాలు

తిరుపతి,జనవరి 16ప్రభాతవార్త:



సంక్రాంతిపండుగను పురస్కరించుకుని తిరుపతిప్రజలు పెద్దలకు తర్పణాలు వదిలేందుకు కపిలతీర్థంలో విస్తృత ఏర్పాట్లుచేశారు. ఏర్పాట్లతో బ్రాహ్మణులు, నగరవాసులు ప్రశాంతంగా కార్యక్రమం జరుపుకున్నారు. అనంతరం పేదలకు ప్రసాద వితరణ చేశారు. గుండాల గోపీనాథరెడ్డి,తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, తొండమనాటి భూషణ్‌రెడ్డి, సురేశ్‌స్వామి పాల్గొన్నారు.

# నేడు ఏటి పండుగకు హాజరుకానున్న జబర్దస్త్ టీం, ఢీ టీం



నాయుడుపేట, జనవరి 16 ప్రభాతవార్త: నాయుడుపేటలో సంక్రాంతి పండుగలలో భాగంగా ఆనవాయితీగా జరుగుతున్న ఏటి పండుగ మహోత్సవ కార్యక్రమానికి నాయుడుపేట చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరుగుతుంది. ఈ నెల 16,17,18, తేదీలలో జరగనున్న ఏటి పండుగ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాయుడుపేట స్వర్ణముఖి నది తీరాన్ని ఎంతో సుందరంగా నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్‌లతో పాటు సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమం నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ 786 రఫీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అనంతరం రఫీ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే ఏటి పండుగ కార్యక్రమానికి నాయుడుపేట, చుట్టుపక్కల ప్రజలు భారీగా రానున్నారని అన్నారు. నాయుడుపేట ప్రజలను అలరించేందుకు ప్రత్యేకంగా జబర్దస్త్ టీం తన్మెయి, సునామి సుధాకర్, పల్సర్ బైక్ రమణ, ఢీ టీం నుండి రాజు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారన్నారు.

## కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య!



సూళ్లూరుపేట, జనవరి 16 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని నాగరాజాపురంలో నివాసముంటున్న మునిశేఖర్ (38) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో శుక్రవారం ఉరేసుకుని మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మునిశేఖర్‌కు వివాహమై భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మద్యానికి బానిసైన మునిశేఖర్ తరచూ ఇంట్లో భార్య, తల్లిదండ్రులతో గొడవలు పెట్టుకునేవాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి కుటుంబ సభ్యులతో గొడవపడి,తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని బెదిరించి ఇంట్లోని మరో గదిలోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తరచూ జరిగే తతంగమే కదా అని పెద్దగా పట్టించుకోలేదు. ఉదయం లేచి చూసేసరికి మునిశేఖర్ ఉరేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఐ బాబిని సత్కరించిన బిజెపి నాయకులు



నాయుడుపేట, జనవరి 16 ప్రభాతవార్త : నాయుడుపేట టౌన్ సీఐ బాబిని బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కనుమ పండుగ సందర్భంగా గురువారం ఆయనను శాలువాలతో సత్కరించి తిరుమల, తిరుపతి దేవస్థానం లడ్డును ఆయనకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆశా చెంచు కృష్ణయ్య, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు బొల్లకాయల విజయ భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు కొప్పోలు సుబ్రహ్మణ్యం ఉన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు కొప్పోలు సుబ్రహ్మణ్యంతో పాటు జ్యోషులవారి కండ్రిగ గ్రామం యువకులు వెంకటేశ్వర్లు, మధు, రవీంద్ర, శ్రీనివాసులు, రాజయ్య, చంద్రబాబు, నవీన్, రమణయ్య, మునిరాజా, వెంకట రమణయ్యలు ఉన్నారు.

## సమస్త స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నాయుడుపేట, జనవరి 16 ప్రభాతవార్త: మండలంలోని సమస్త స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో రంగోలి పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు తమ సృజనాత్మక ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా, సంతోషంగా పాల్గొన్నారు. ఈ రంగోలి పోటీలలో మొదటి బహుమతి రూ. 3000 నగదు ప్రెషర్ కుక్కర్ అందించగా రెండవ బహుమతి రూ. 2000 నగదు గ్లాస్ జార్ సెట్ బహుమతి ప్రధానం చేస్తారు. మూడవ బహుమతిగా రూ. 1000 నగదు మరియు డైనింగ్ సెట్ ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు అన్నారు. సమస్త స్పోర్ట్స్ భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తాము

**- టౌన్ క్లబ్ అధ్యక్షులు లక్కమనేని కోటేశ్వరరావు**



వెంకటగిరి, జనవరి 16 ప్రభాతవార్త: ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానని వెంకటగిరి టౌన్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది లక్కమనేని కోటేశ్వరరావు తెలిపారు. క్లబ్ అధ్యక్షులు కోటేశ్వర రావు జన్మదిన సందర్భంగా ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తనపై ఉన్న అభిమానంతో సొంతంగా అన్నదానం చేయడం, పేదలకు దుస్తులు పంపిణీ వంటి కార్యక్రమాలు అభిమానులు చేయడం ఆనందంగా ఉందన్నారు. కాంపౌండ్ వద్ద ఎమ్మార్పీఎస్ యువ నాయకులు ఎల్‌కేఆర్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయించారు. క్రాస్ రోడ్ వద్ద ఎంఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు పలిపాటి రవి మాదిగ పేదలకు అన్నదానం నిర్వహించారు. కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నారి శేఖర్, నాయకులు మనీ, తేజ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## క్రికెట్ టోర్నమెంట్లో విన్నర్‌గా రైజింగ్ లైన్స్




వాకాడు, జనవరి 16 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడులోని సంక్రాంతి పండుగ సందర్భంగా వాకాడు ప్రీమియర్ లీగ్ సీజన్ 2026 క్రికెట్ టోర్నమెంటులో నిలిచిన వాకాడు రైజింగ్ లైన్స్ విజేత జట్టుగా నిలిచారు. రన్నర్‌గా రాయల్ చాలెంజ్ వాకాడు జట్టు రెండవ స్థానంలో నిలిచారు, రైజింగ్ లైన్స్ విజేతగా టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి రు. 50,000 రూపాయలు వాకాడు ప్రీమియర్ లీగ్ సీజన్ ఆర్గనైజర్స్ నిర్వహణ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు పదివేల రూపాయలతో స్పోర్ట్స్ సైకిల్‌ను మ్యాన్ ఆఫ్ ది సీరియస్‌గా బహుమతిని అందజేశారు. పుడిరాయి దొరువు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎల్లబోతు రాజగోపాల్ రెడ్డి సొంత నిధులతో నాన్ అఫ్ ది మ్యాచ్ 50 పరుగులు కొట్టిన విజేతకు రాజగోపాల్ రెడ్డి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు క్రికెట్ టోర్నమెంట్లో మాట్లాడారు.

## కన్నుల పండుగ ముగిసిన సాయిబాబా తెప్పోత్సవం



వెంకటగిరి, జనవరి 16 ప్రభాతవార్త: పట్టణంలోని కుమ్మరి గుంట పుష్కరణలో 36వ శిరిడి సాయిబాబా తెపోత్సవం వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు చెప్పోత్సవంలో పాల్గొని సాయి బాబాను దర్శించుకున్నారు. 36 సంవత్సరాల నుండి సాయిబాబా తెప్పోత్సవాన్ని నిర్వాహకులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. కుమ్మరి గుంట పుష్కరిణిలో సాయిబాబాను ఊరేగించారు. ప్రతి సంవత్సరం కనుమ పండుగ రోజున సాయిబాబా తేప్పొచ్చు అని నిర్వహిస్తారు. వెంకటగిరి టౌన్ క్లబ్ అధ్యక్షులు కోటేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్రడైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు పెప్పోత్సవంలో పాల్గొని సాయిబాబాను దర్శించుకున్నారు. తెపోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిఐ ఏవి రమణ ఎస్ఐ ఏడుకొండలు పర్యవేక్షించారు నిర్వహించారు.

## విద్యుత్‌శాఖ ఏఈగా ఏడుకొండలు



బాలాయపల్లి, జనవరి 16 ప్రభాతవార్త: మండలం విద్యుత్ శాఖ ఏఈగా జన్నాథం ఏడుకొండలు శుక్రవారం విద్యుత్‌శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ ఏఈకి విద్యుత్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మండలంలోని విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఏఈ ఏడుకొండలు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# అన్న పూర్ణసమేత నీలకంఠేశ్వరుని గిరి ప్రదక్షిణం

**-శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం**



శ్రీకాళహస్తి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో నీలకంఠేశ్వరస్వామిల కైలసగిరిల ప్రదక్షిణం శుక్రవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ మ్మవార్ల గిరిప్రదక్షిణం నిర్వహించడం అనవాయితీ. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయం అయిన ఊరందూరు నుంచి ప్రతి ఏడాది వచ్చే అన్నపూర్ణసమేత నీలకంఠేశ్వర స్వామిల గిరి ప్రదక్షిణం అంగరంగవైభవంగా ఏర్పాటు చేశారు. ఉదయం ఊరందూరు గ్రామంలో స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు జనార్ధన్‌శర్మ అఖండ హారతిని ఇచ్చారు. ఉత్సవాన్ని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబసభ్యులు శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి, రిషితా రెడ్డి,బృందమ్మ, రాములు వెంటరాగా గ్రామంలో మేళతాళాలు,తప్పేట్ల మోతతో భారీ ఎత్తున బాణసంచాను కలుస్తూ ప్రారంభించారు. పట్టణంలో స్వామిఅమ్మవార్లకు భక్తులు అఖండ హరుతులుఇచ్చారు.కొంత కాలం స్వామి అమ్మవార్లతో పాటు సాగిన గిరిప్రదక్షిణం ఎందుకో ప్రస్తుతం వేర్వేరుగా సాగుతుంది. స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణతో సుమారు 23 కిలో మీటర్లు 15 గ్రామాల ప్రజలు పరవశించారు. పులకరించి దర్శించుకున్నారు.ఉత్సవంతో పాటు ఆలయ పూజారి జనార్ధన్ శర్మ ఉన్నారు.

**వాడ వాడల్లో విశేష హారతులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో కనుమ సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ ఎంతో ప్రాశస్త్యాన్ని కల్గి ఉంది..పట్టణంలోని అడుగుడుగునా భక్తులు హారతులిచ్చారు. తేరువీధిలోని అలయ ప్రధానార్చకులు స్వర్గీయ అయ్యావు గురుకుల్ అనే బాబూ గురుకుల్, ఇంటి వద్ద ఉత్సవాన్ని ఆపి ఎస్ఎంకె పరశురాం గురుకుల్ అనే అచ్చితా గురుకుల్ విశేష హారతులిచ్చారు. జయరామారావువీధి, వెలమపాళెం వద్ద మహిళలు భారీ సంఖ్యలో స్వామి అమ్మవార్లకు హారతులిచ్చారు. ఓ పండగలా జరుపుకున్నారు. వీధుల్లో ముగ్గులతో ముస్తాబు చేశారు. మామిడి తోరణాలతో స్వాగతం చెప్పారు. అలాగే తెలుగుగంగ కాలనీలోని నాలుగుకాళ్ళమండపం వద్ద ఆ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు స్వాగతం పలికారు. అంజూరు వారి మండపం వేదాం, దక్షిణ కాళి మాత ఆలయం వద్ద గ్రామస్థులు భారీ ఎత్తున స్వామి అమ్మవార్లకు స్వాగతం పలికారు. పూజలందించారు. స్వామి అమ్మవార్ల కృపాకటాక్షాలు కలగాలని వేడుకున్నారు.

## మణికంఠేశ్వరాలయంలో ఘనంగా ప్రదోషకాల పూజ



కాణిపాకం, జనవరి 17 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగ దాంభిగా సమేత మణికంఠేశ్వ రాయలంలో శుక్రవారం ప్రదోషకాల పూజలను అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ప్రతి నెలా ఆలయంలో త్రయోదశి రోజున ప్రదోష కాల సమయంలో మణికంఠేశ్వరాలయంలో ప్రదోష కాల పూజలను నిర్వహిస్తున్నారు. స్వామివారి మూల విరాట్‌తో పాటు స్వామివారి వాహనం నందికి ఏకకాలంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతర ం అలంకరించి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, సూపరెండెంట్ వాసు,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, అర్చకులు, వేదపండితులు, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

## శివపార్వతుల గ్రామోత్సవం



శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం రాత్రి అంగరంగవైభవంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ అధికారులు, సిబ్బంది వెంటరాగా ఉత్సవం భక్తుల ఆనందోత్సాహాల మధ్య సాగింది. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణకు ఎంతో ప్రాధాన్యత ఉంది.ఉదయం నుంచి గిరిప్రదక్షిణలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఆలయానికి చేర్చి అలంకార మండపంలో అలంకరించి గ్రామోత్సవానికి సిద్ధం చేశారు. శుక్రవారం రాత్రి స్వామి అమ్మవార్ల గ్రామోత్సవానికి పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఈ ఉత్సవం ముందు చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ వెళుతుండగా ఆలయ ఇన్స్‌పెక్టర్స్ సుదర్శనం నాయుడు, నాగభూషణం, పర్యవేక్షించారు. 'చెన్నైకు చెందిన భక్తకన్నప్ప భక్త బృందం మహిళలు శంఖం పూరిస్తూ ఉత్సవాన్ని ముందుకు సాగించారు.ఉత్సవం నాలుగుమాడావీధుల్లో సాగింది.ఈ సారి ప్రత్యేకంగా కేరళ వాయిద్యాల పోలిన తమిళనాడుకు చెందిన బృందం వాయిద్యాలు ప్రత్యేకత చోటు చేసుకుంది.

## ఏకం, లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యనారాయణ హోమం



వరదయ్యపాలెం, జనవరి 16 ప్రభాతవార్త: వరదయ్యపాలెంలోని ఏకం, లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యనారాయణ హోమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ, గణపతి పూజ, పుణ్యాః వచనం, రక్షా బంధనం, నవగ్రహ ఆరాధన, ఉపగ్రహ ఆరాధన, పంచ పాలక ఆరాధన, సూర్య పంచాయతనం, సూర్య నారాయణ స్వామికి పంచామృత అభిషేకం, సహస్ర నామ అర్చన, సర్వతో భద్ర మండలం అవాహనం, సూర్య నారాయణ హోమం, పూర్ణహుతి, మహా ఆశీర్వచనం, తీర్ధ ప్రసాదాలు అందజేసారు. అనంతరం వెయ్యి మంది పైగా భోజన వసతి ఏర్పాటు చేశారు. వేద పండితులు ఇనుమర్తి షణ్ముఖ శర్మ (సూళ్లూరుపేట) పర్యవేక్షణలో, జాన రుద్ర రామలింగేశ్వర శర్మ (హైదరాబాద్), ఉప్పుగంటి సూరిబాబు శర్మ (పుల్లేటికుర్రు), బల్ల యజ్ఞశ్రీ రామ్ శర్మ (సూళ్లూరుపేట), సజ్జ వీర రాఘవ శర్మ (చీరాల), లోక ఫౌండేషన్ ప్రతినిధులు సునీల్ దాసాజి, లక్ష్మి దాసాజి, అరుణ్ జి, గ్రామ పెద్దలు, ఏకం అధ్యాత్మిక విభాగం కో ఆర్డినేటర్ రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ బొప్పన రమేష్, సామాజిక కార్యకర్త గుత్తి త్యాగరాజు, పురుషోత్తం, సురేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, చందు కళ్యాణి, శరత్ వాసుపాల సుబ్రమణ్యం రెడ్డి, బాలకృష్ణ, ఆనందు, హరి ప్రసాద్ చౌదరి, ఖాదర్ బాషా, యుగంధర్, ప్రతాప్, తడ శ్రీనివాసులు, శేఖర్ నాయుడు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## వెలంపాళెంలో ఘనంగా గోదాదేవి ఉత్సవాలు



శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని వెలంపాళెంలో ప్రతి ఏడాది ధనుర్మాసం సందర్భంగా అమ్మవారిని 30 రోజుల పాటు పూజించి చివరి మూడు రోజులు ప్రత్యేకాలంకారం, వడిబాల,నిమ్మజనం కార్యక్రమాలను నిర్వహించేటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సంక్రాంతి సందర్భంగా అమ్మవారికి శుక్రవారం ప్రత్యేకాలంకారం నిర్వహించారు. ఇలా వెలంపాళెంలో మూడు చోట్ల అమ్మవారిని ప్రతిష్టించి పూజలు నిర్వహించటం ప్రత్యేకాలంకారం జరిపి పూజలు జరుపుతారు ఈ నేపధ్యంలో గౌరమ్మ కమిటి సారధ్యంలో ప్రత్యేకాలంకారాలను జరిపారు. మూడో రోజు అమ్మవారిని నిమజ్జనం చేస్తామని కమిటి నిర్వాహకులు వివరించారు.

## గోమాతలకు పూజలు

తిరుపతి,జనవరి 16ప్రభాతవార్త: కనుమపండుగ సందర్భంగా శుక్రవారం ఎస్వీగోశాలలో వేడుకగా టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ దంపతులు, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి స్వయంగా గోమాతలకు పూజలు చేసి, అలంకరించి, పండ్లు, దాణా తినిపించారు.

## సింహ వాహనంపై శ్రీ దుర్గ అలంకరణలో ఎల్లమ్మ

**అగరంగ వైభవంగా సంక్రాంతి మహోత్సవాలు**

చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: సత్యప్రమాణాలకు నెలవైకొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు శ్రీ దుర్గ అలంకరణలో సింహవాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి సంక్రాంతి మహోత్సవాలను ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పాలక మండలి, ఈఓ మమత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి అమ్మవారు వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలకు విశేష అలంకరణలతో శ్రీ దుర్గ అలంకరణలో సింహ వాహనంపై అధిష్టించి భక్తులకు దర్శనమిచ్చారు.

**-కన్నుల పండువగా "శ్రీమూలస్థాన ఎల్లమ్మ" వారి రథోత్సవం:**

సంక్రాంతి మహోత్సవాలలో శుక్రవారం ఉదయం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. విశేష అలంకృతులైన అమ్మవారు త్రిశూలధారిణియై రథంపై అధిష్టించి పట్టణ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారి రథంపై ఉప్పు, మిరియాలను వెదజల్లి తమ మొక్కులు తీర్చుకున్నారు.

## ముఖ్యమంత్రికి తెలుగుతమ్ముళ్ళ వీడ్కోలు



చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలుగుతమ్ముళ్ళు టిడిపి చంద్రగిరి టౌన్ అధ్యక్షుడు సక్కుర్ ధనంజయరెడ్డి, నరశింగాపురం సింగిల్ విండో చైర్మన్ రాజులగారి వినోద్ రెడ్డి వీడ్కోలు పలికారు. సంక్రాంతికి ముఖ్యమంత్రి సొంతూరు నారావారిపల్లె నాలుగు రోజుల కార్యక్రమాన్ని ముగించుకుని గురువారం తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో ఎంఎల్‌ఏ పులివర్తి నాని వెంట వెళ్ళిన తెలుగుతమ్ముళ్ళు ముఖ్యమంత్రిని కలసి వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ముక్తిగురువు శ్రీకృష్ణాజీ ప్రత్యేక దర్శనం

**- ఏకం ఆలయం నందు దీక్ష ఆశీర్వచనం**



వరదయ్యపాలెం, జనవరి 16 ప్రభాతవార్త: బత్తల వల్లం నిర్మించిన ఏకం ఆలయం నందు సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఆచార్య ఆనంద గిరిజి, ఆచార్య సమదర్శినిజీ, లోకేష్ దాసాజీ, లక్ష్మి దాసాజీ, సునీల్ దాసాజీ ఆధ్వర్యంలో ఏకం పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు ప్రత్యేకంగా ఆలయ దర్శనం, గురు దర్శనం, దీక్ష, ఆశీర్వచనం కల్పించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణాజీ మాట్లాడుతూ అమ్మా భగవాన్లతో 1995-1996 సంవత్సరాల మధ్యలో ఈ ప్రాంతాన్ని సందర్శించి ఇక్కడ అద్భుతమైన ఆలయం కట్టాలని భగవాన్ సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణాజీ మాట్లాడుతూ గ్రామంలోనీ ప్రజలు బాగుండాలి, ఆ కుటుంబంలోని అందరూ బాగుండాలని 3 భగవంతునితో మీరు ఏకం అవాలని అంటే నువ్వు నేను ఒకటే అని దీక్షలో భాగంగా భక్తులను ఆశీర్వదించి సంతోషంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని, ప్రతి సంవత్సరం ఇక్కడ మీతో కలిసి సంక్రాంతి సంబరాలలో ప్రత్యేకంగా పాల్గొంటానని తెలిపారు. అనంతరం భక్తులకు దర్శనం, దీక్ష, ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో లోకా ఫౌండేషన్ ఆధ్యాత్మిక కార్యక్రమ కోఆర్డినేటర్ బొప్పన రమేష్, శ్రీ కాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్‌సివి నాయుడు, వరదయ్యపాలెం ప్రముఖులు బొప్పన తిలక్ బాబు, పన్నెం నిర్మల్, ఉదయం, తడ శ్రీనివాసులు, ఆర్. నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, భాస్కర్ రెడ్డి, విజయకుమార్, దిలీప్ రాయల్, తదితరులు పాల్గొన్నారు. తదనాంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## వైభవంగా కనుమ పండుగ సంబరాలు



పెద్దపంజాణి జనవరి16 ప్రభాతవార్త: ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి స్వగ్రామమైన మండలంలోని కెళవాతిగ్రామంలో సంక్రాంతి కనుమ పండగను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆయన సోదరుడు శ్రీనాథ్‌రెడ్డి గ్రామస్థులతో కలసి గోపూజ నిర్వహించారు.అనంతరం గ్రామంలో పశువులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... సంక్రాంతి పండగ రైతులకు అత్యంత ముఖ్యమైన పండగని పేర్కొన్నారు.ఏటా రైతులు ఇంటికి సాగుచేసిన పంటలు దిగుబడులు రావడం జరుగుతుందన్నారు.ఈ సారి సిఎం చంద్రబాబునాయుడు చొరవతో నియోజకవర్గానికి కృష్ణాజలాలు సైతం అధికభాగంలో వచ్చి చెరువులు నిండుతున్నాయని దీంతో రైతులు పండగను సంతోష వాతావరణంలో జరుపుకుంటుంన్నారని ఆయన పేర్కొన్నారు.కాగా గ్రామంలో పండగ సందర్భంగా కోలాహలం కనిపించింది.

## అప్పలాయగుంటలో సంక్రాంతి అస్థానం



వడమాలపేట, జనవరి 16 ప్రభాతవార్త: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం సంక్రాంతి అస్థానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచి వాహనంపై అధిరోహించి అప్పలాయగుంట తిరువీధుల్లో విహరించి భక్తుల ధూపదీప నైవేద్యాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి అద్దూరు వేణుగోపాల్, ప్రధాన అర్చకులు సూర్యకుమార్ ఆచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో సంక్రాంతి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉపవాసాలు ఉండి పిండి వంటలు చేసుకుని పెద్దలకు బట్టలు పెట్టి మొక్కుకున్నారు. పితృదేవతలకు తర్పణం వదిలారు. కనుమ పండుగ సందర్భంగా మండలంలోని అంజేరమ్మ కనుమలో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## కుంట్రపాకంలో ఘనంగా వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్



తిరుపతి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త: మండలం కుంట్రపాకం పంచాయితీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శుభ పద్మనాభ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు కరమళ్ళ వల్లి ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో కుంట్రపాకం పంచాయితీ సభ్యుల జట్టు విజేతగా నిలవగా, ఆది ఆంధ్రవాడ సభ్యుల జట్టు రన్నర్‌గా గెలుపొందింది. విజేతలకు రూ.7,777, రన్నర్‌లకు రూ.5,555 నగదు బహుమతులను నిర్వాహకులు అందజేశారు. గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో సుమారు రూ.25,000 వ్యయంతో ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. బాబు రెడ్డి, కేశవులు రెడ్డి, లక్ష్మణ్, భరత్ కుమార్ తదితరుల సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది. గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు భారీగా హాజరై టోర్నమెంట్‌కు ఉత్సాహం నింపారు.

## సిఎం చంద్రబాబుకు టిటిడి వేదాశీర్వచనం

తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి: చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో నాలుగురోజులు పర్యటనలో గురువారం సంక్రాంతి రోజు టిటిడి అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులకు, రాష్ట్రమంత్రి నారాలోకేశ్ దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జఈఓ వీరబ్రహ్మం కలసి వేదపండితులతో ఆశీర్వచనం చేశారు.

**CHANGE OF NAME**

I, **SHEIKH ABDUL HYAD SAHEB** (Old Name), R/at D.No.17-3-123/1, Poola Veedhi, Tirupati Dist. AP. have changed my name to **SHAIK ABDUL HYAD SAHEB** S/o Sheikh Abdul Sattar Saheb. Henceforth, I will be known as **SHAIK ABDUL HYAD SAHEB** (New Name).